epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 85 | ఆదివారం | 04.08.2024

‘ధరణి’ దరఖాస్తులను

## సత్వరం పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా



3లో..



## కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..

- ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది
- దండోరా ఉద్యమానికి అన్ని సహకారాలు అందించా
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

3లో..


## మార్కెట్ చైర్మన్ రేసులో సర్వేల

గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్న నర్సింగరాజు

ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లోనే..

అజాత శత్రువుగా పేరున్న నేత

జనగామలో వర్గ పోరుకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ హైకమాండ్ వ్యూహం



2లో..

## ఆ చిన్నారిని జాగ్రత్తగా చూడండి

‘మన చౌరాస్తా’ కథనానికి ఎమ్మెల్యే కేటీఆర్ స్పందన

జనగామ ఎమ్మెల్యేకు ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు

రీ ట్వీట్ చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి

4లో..



www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way

31 Jul 2024 - Page 2

### మా కొడుకును కాపాడండి

- సాయం కోసం దంపతుల ఎదురుచూపు
- పుట్టుకతోనే మూడు సమస్యలతో బాధపడుతున్న చిన్నారి

రఘునాథపల్లి, మన చౌరాస్తా : జన్మతోనే మూడు సమస్యలతోనే బాధపడుతూ వెంటిలేషన్ పై చికిత్స పొందుతున్నాడు ఓ బాలుడు. వివరాల్లోకి వెళితే.. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మండెలగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి బాబు, కళ్యాణి దంపతులకు ఈ నెల 25న బాబు జన్మించాడు. పుట్టుకతోనే శ్వాసకోశనాళం, ఆహార నాళం (Nasal Cavity, Oral Cavity) అతుక్కుపోయింది. గుండెలో రంధ్రం పడింది. ఒకే కిడ్నీతో బాధపడుతున్నాడు. ఆహార నాళం పనిచేయకపోవడంతో పాలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతో శుక్రవారం బోడుప్పల్‌లోని అంకురా ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం

ప్రజా సంక్షేమమే

## లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



4లో..

General News

# జనగామ మార్కెట్ చైర్మన్ రేసులో సర్వల

**మన చౌరస్తా, జనగామ ప్రతిధినిధి :**

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరాక నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ వస్తోంది. ఈ క్రమంలో జనగామ జిల్లాలో ఖాళీగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. జిల్లాలోనే ప్రతిష్ఠాత్మకమైన పదవి కావడంతో ఆ కుర్చీని దక్కించుకునేందుకు ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎలాగైనా చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు తమ గాడ్‌ఫాదర్ల ద్వారా మంతనాలు జరుపుతున్నారు. రిజర్వేషన్ పరంగా పదవి బీసీలకే దక్కే అవకాశం ఉండడంతో జిల్లాకు చెందిన కొందరు ప్రముఖ బీసీ లీడర్లు రాష్ట్ర హైకమాండ్ చుట్టూ తిరుగుతున్నారు. జనగామ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచె రాములు, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు, డీసీసీ ఉపాధ్యక్షుడు సర్వల నర్సింగరాజు, డీసీసీ మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర, సీనియర్ నాయకుడు జక్కుల వేణుమాధవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు శివరాజ్‌యాదవ్ ప్రస్తుతానికి చైర్మన్ పీఠం కోసం పోటీ పడుతున్నారు. వీరంతా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో పాటు స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్‌తో పాటు పలు మంత్రుల ద్వారా చైర్మన్ సీటును కైవసం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

- గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్న నర్సింగరాజు
- ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లోనే..
- అజాత శత్రువుగా పేరున్న నేత
- జనగామలో వర్గ పోరుకు చెక్ పెట్టేలా కాంగ్రెస్ వ్యూహం



## వర్గ పోరుకు చెక్ పడేనా!

జనగామ కాంగ్రెస్‌లో ఎన్నికల ముందు మూడు వర్గాలు ఉండగా.. అనంతరం కేవలం కొమ్మూరి నాయకత్వంలోనే పార్టీ కేడర్ ముందుకు సాగింది. అనూహ్యంగా ఇటీవల జనగామ జిల్లాకేంద్రానికి చెందిన పలువురు సీనియర్ నేతలు కొమ్మూరి నాయకత్వంపై అసహనం వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా యాంటీ వర్గంగా తయారయ్యారు. ప్రస్తుతం ఈ రెండు వర్గాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితి తయారైంది. అయితే రెండు వర్గాల నేతలు మార్కెట్ చైర్మన్ పదవికి కోసం ఆరాటపడుతున్నారు. ఇందులో ఓ వర్గానికి చెందిన నేతకు కుర్చీ ఇస్తే మరో వర్గం నుంచి పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉండడంతో ప్రత్యామ్నాయంగా హైకమాండ్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకుగాను శామీర్‌పేటకు చెందిన సీనియర్ నేత సర్వల నర్సింగరాజు పేరును పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈయన ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని అంటుపెట్టుకుని ఉన్నారు. ఇతర పార్టీల నుంచి ఎన్నో ఆఫర్లు వచ్చినప్పటికీ ఆయన కాంగ్రెస్ జెండాను విడవలేదు. మరోవైపు పార్టీలో ఎన్ని వర్గాలు ఉన్నప్పటికీ సర్వల మాత్రం ఓ వర్గానికి కొమ్ము కాయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు. అజాత శత్రువుగా, నిబద్ధత గల నాయకుడిగా ఈయనకు పేరుంది. నర్సింగరావు ప్రత్యేకంగా ఏ వర్గానికి చెందిన వ్యక్తి కాకపోవడంతో ఆయనకు చైర్మన్ కుర్చీ ఇస్తే అందరినీ బ్యాలెన్స్ చేసినట్లు ఉంటుందనే దిశగా కాంగ్రెస్ పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఎలాగైనా కుర్చీ దక్కించుకోవాలని సర్వల కూడా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కొమ్మూరితో పాటు స్థానిక నాయకుల మద్దతు కూడగట్టుకునే పనిలో ఆయన నిమగ్నమయ్యారు. 50 ఏళ్లు పార్టీలోనే ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు బడా నేతలతో పరిచయాలు ఉన్నాయి. దీంతో అన్ని వైపుల నుంచీ ఆయన చైర్మన్ సీటు కోసం కసరత్తు చేస్తున్నారు.

## రెండు సార్లు పదవీ త్యాగం..

ఎన్నో కష్టనష్టాలకోర్చి కాంగ్రెస్ జెండానే నమ్ముకున్న సర్వల నర్సింగరాజు పలు సందర్భాల్లో దగ్గరి దాకా వచ్చిన పదవులను సైతం త్యాగం చేసి నిబద్ధతను చాటుకున్నారు. గతంలో రెండు సార్లు సర్పంచ్‌గానే కాకుండా ఎంపీటీసీగా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం డీసీసీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఓసారి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సర్వల నర్సింగరావు పేరు దాదాపు ఖరారైంది. చివరి నిమిషంలో అనూహ్యంగా ఆయన స్థానంలో మరొకరికి పదవి ఇస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. మరో సందర్భంలో జనగామ జడ్పీటీసీ అభ్యర్థిగా కూడా ఆయన పేరు ఖరారు చేసి చివరి సమయంలో మరొకరికి టికెట్ కేటాయించారు. ఈ రెండు సందర్భాల్లోనూ సర్వల పార్టీ నిర్ణయానికి కట్టుబడ్డారే తప్ప తిరుగుబాటు చేయలేదు. ఇలా పార్టీలో క్రమశిక్షణ గల నాయకుడిగా పేరున్న సర్వల నర్సింగరావుకు ఈసారైనా మార్కెట్ చైర్మన్ పదవి ఇస్తే కాంగ్రెస్‌లో కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చిన పేరు వస్తుందని పార్టీ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారు. ఏదిఏమైనా చివరికి కుర్చీ ఎవరికి దక్కుతుందో.. హైకమాండ్ ఏ ప్రాతిపాదికన ప్రాధాన్యం ఇస్తుందోనన్న ఉత్కంఠ కాంగ్రెస్ కేడర్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.






## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఉద్యాన శాఖ అధికారి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారిగా నియమితులైన బి.శ్రీధర్‌రావు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు.



## మొక్కలు నాటి సంరక్షించాలలి

**చేర్యాల, మన చౌరాస్తా :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కడవేర్గు గ్రామ కార్యదర్శి వీరబాబు అన్నారు. మన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం కడవేర్గు గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ.. మానవళి మనుగడకు చెట్లు మెట్లలాంటివని, వృక్షాలను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కల పెంపకంతో వాతావరణంలో కాలుష్యం తగ్గి అందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు సూచించారు. వర్షాకాలంలో మొక్కలు నాటడం వలన పచ్చదనంతో పాటు ఇంటికి కావలసిన పండ్లు,పూలు వస్తాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,వన మహోత్సవ సైనికుడు ఆరుట్ల లింగం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పొదుపు... జీవితానికి వెలుగు

**ఐనవోలు, మన చౌరాస్తా :** పొదుపే మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నిపంపుతుందని ముల్కలగూడెం శ్రీఆంజనేయ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు నాయిని అనిల్ యాదవ్ అన్నారు. శనివారం సంఘంలో సభ్యుడైనా మినుముల వెంకటయ్య మరణించగా వారి నామినికి బీమా డబ్బులు రూ.70 వేలను సంఘం పాలకవర్గ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. మనం చేసే చిన్న పొదుపు వృద్ధాప్యంలో పెద్ద బాసటగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో కొండపర్తి శ్రీ ప్రతాపరుద్ర పొదుపు సమితి అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుమార్, అనిల్, అప్సర్, శ్రీనివాస్, రజాక్, రవీందర్ రెడ్డి, రఘుపతి, కోటి, రషీద్ పాల్గొన్నారు.



# కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది
- దండోరా ఉద్యమానికి అన్ని సహకారాలు అందించా
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ, మన చౌరాస్తా :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తాను స్వాగతిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్‌ఎంఆర్ గార్డెన్‌లో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణకు మాదిగ ఉప కులాల న్యాయమైన పోరాటానికి సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందన్నారు. 1994 జూలైలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఉద్యమం ప్రారంభమైన మొదటి రోజు నుంచి తీర్పు వెలువడిన ఆగస్టు 1వ తేదీ వరకు ఆ ఉద్యమం వెంట తాను ఉన్నానని కడియం పేర్కొన్నారు. దండోరా ఉద్యమానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించానని చెప్పారు. రాజకీయంగా అనేక విమర్శలు ఎదుర్కొన్న ప్రతిపక్ష దాడులు సైతం ఎదుర్కొన్నారని తెలిపారు. మూడు దశాబ్దాల కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన అన్ని ప్రభుత్వాలు వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానాలు కూడా చేశాయన్నారు. తాను సాంఘిక సంక్షేమ మంత్రిగా ఉన్నప్పుడే వర్గీకరణకు చట్టబద్ధత లభించిందన్నారు. వర్గీకరణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైంది షెడ్యూల్డ్ కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించి, ఆ జీవో ఆధారంగా ఆయా కులాలకు న్యాయం జరిగే విధంగా వాళ్ల వాటా వాళ్లు పొందే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లపాటు అమలు చేయడం జరిగిందన్నారు. 2004లో సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడంతో రాష్ట్రాలకు వర్గీకరణ చేసే అవకాశం లేదని ఆ జీవోను రద్దు చేశారని తెలిపారు. ఉషా మేదర కమిషన్ వర్గీకరణ న్యాయబద్ధనమేనని, రాజ్యాంగ సవరణ ద్వారానే దీనిని చేయాలని నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీం కోర్టులో ఆఫడా పెట్టు వేయడం జరిగిందన్నారు. సీనియర్ మోస్ట్ అడ్వకేట్ తో రాష్ట్ర వాదన వినిపించామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుకూలంగా ఉండడంతో అట్టడుగు స్థాయి వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించాలని ఉద్దేశంతోనే సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు కనుగుణంగా వర్గీకరణ అమలయ్యే విధంగా ఆర్డినెన్స్ కూడా తీసుకొచ్చి మాదిగ ఉప కులాలకు ఉద్యోగ విషయంలో న్యాయం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. సమావేశంలో లింగాలఘణపురం, రఘునాథపల్లి మాజీ జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లం అజయ్, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసనుపల్లి లింగాజీ, నాయకులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, బొల్లంపల్లి నాగేందర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## 'ధరణి' పెండింగ్ దరఖాస్తులను

# సత్వరం పరిష్కరించాలి

- సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**జనగామ, మన చౌరాస్తా :** ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు 2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్‌ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2 నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చన్నారు. అనంతరం ఆయా మండలాల తహసీల్దార్లకు కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాలు జారీ చేస్తూ జిల్లాలోని బచ్చన్నపేట, లింగాలగణపురం, రఘునాథపల్లి, చిల్పూర్, పాలకుర్తి మండలాలలో ధరణి సమస్యల అధికంగా ఉన్నాయని, సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం మండల స్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించి జిల్లా స్థాయి గ్రీవెన్స్‌ను తగ్గించాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను



ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం పది రోజుల్లోపు క్లియర్ చేయాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డి.ఎస్ వెంకన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మున్సిపాలిటీకి చెందిన ఆనంతుల నర్సమ్మకు సీఎం సహాయనిధి నుంచి రూ. 60 వేలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ నర్సమ్మ నివాసనికి వెళ్లి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట 6,5 వ వార్డు ఇంచార్జిలు వెలగల నాగరాజు, వెలగల దుర్గయ్య, 12వ వార్డు ఇంచార్జి ఖాజా, నాయకులు వెలగల రాజు, బుడిగ రమేష్, తుమ్మలపల్లి శ్రీనివాస్, శనిగారి రవి, తాటిపాముల పర్శరాములు, వెలగల శ్రీనివాస్, పచ్చిమడ్ల ప్రేమ్ కుమార్, బుట్టి బాగయ్య, రాజు గౌడ్ సతీష్, ఉదయ్ ఉన్నారు.

## భూముల క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలి

**జనగామ, మన చౌరాస్తా :** ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా భూములు క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్‌తో పాటు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో ఎల్‌ఆర్‌ఎస్ విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణను పారదర్శకంగా చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ, పంచాయతీల పరిధిలో 61 వేల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా కమిటీలను రూపొందించాలని, అందుకు రెవెన్యూ మున్సిపాలిటీ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా బృందాలుగా ఏర్పడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం

**చేర్యాల, మన చౌరాస్తా :** తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి, కాల్షియం అధికంగా ఉంటుందని, అలాగే తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, పుట్టిన ఆరగంటలోపు బిడ్డకు తల్లిపాలు తాగించాలని అంగన్‌వాడీ టీచర్ బండ సుజాత అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని రాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ సుజాత మాట్లాడుతూ 9 నెలల గర్భవతులు, బాలింతలకు, రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పుట్టిన పాపకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని, రమ్య, ఉపాధ్యాయుడు వేణు, ఆశ వర్కర్ భారతి, ఆయా విజయ, గర్భిణులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**కొడకండ్ల, మన చౌరాస్తా :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం కొడకండ్ల మండలం మొండ్రాయి, హక్య తండా, ఏడునూతుల, కొడకండ్ల గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. హక్యనాయక్ తండాలో అమ్మ ఆదర్శ పథకం ద్వారా ఏర్పాటు చేసిన నీటి కుళాయిని ఎమ్మెల్యే ప్రారంభించి స్థానిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను పంపిణీ చేశారు. మొండ్రాయి ఉన్నత పాఠశాలలో అథ్లెటిక్స్ చోటు సంపాధించిన శ్రావణి, మానస, అనిల్ విద్యార్థుల పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలం లో 46 మంది వివిధ రకాల అనారోగ్యాలకు కారణమవుతూ ఇబ్బందులు ఎదురుకున్న దృష్ట్యా సుమారు రూ.11.5 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి ఆయా కుటుంబాలకు అందజేశారు. వర్షాకాల ప్రభావంతో విష జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున ప్రజలు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయుక్, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి నియోజకవర్గం యూత్ నాయకులు రాజేష్ నాయుక్, టౌన్ అధ్యక్షుడు రవీందర్, అబ్దుల్లా, సోమ నరసయ్య, దేశగాని నాగరాజు, వెంగళరావు, భిక్షపతి, అందశ్రీ వర్ణ, రమేష్, కలీం అంజయ్య, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం కోసం భూపరిశీలన


**హనుమకొండ, మన చౌరాస్తా :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ, జిల్లా సంక్షేమ అధికారి సంయుక్త అధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహించడానికి ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఒక ఎకరం భూమిని కలెక్టర్ కేటాయించారు. ఈ భూమిని శనివారం రోజున హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణు గోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ మాగంటి శేషుమాదవ్, జిల్లా సంక్షేమ అధికారి జి.లక్ష్మి కాంత రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ అతి త్వరలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ, జిల్లా సంక్షేమ అధికారి సంయుక్తంగా వృద్ధాశ్రమం నిర్మిస్తామని పేర్కొన్నారు.




# ఆ బాబును జాగ్రత్తగా చూడండి

- 'మన చౌరాస్తా' కథనానికి కేటీఆర్ స్పందన
- జనగామ ఎమ్మెల్యే పల్లాకు ఎక్స్‌లో ట్వీట్

**జనగామ, మన చౌరాస్తా :** పుట్టుకతో శ్వాసకోశనాళం, ఆహార నాళం అతుక్కుపోయి చికిత్స పొందుతున్న చిన్నారిపై 'మన చౌరాస్తా' దిన పత్రికలో వచ్చిన కథనానికి మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్పందించారు. ఆ బాబును జాగ్రత్తగా చూడాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ట్విట్టర్ ఎక్స్ ద్వారా సూచించారు. జిల్లాలోని రఘునాథపల్లి మండలం మండెలగూడెంకు చెందిన కొత్తపల్లి బాబు, కళ్యాణి దంపతులకు జులై 25న బాబు పుట్టాడు. పుట్టుకతోనే మూడు సమస్యలతో బాధపడుతున్న వారి బాబు వైద్య సాయం కోసం ఎదురుచూస్తున్న వారిపై జులై 31న 'మన చౌరాస్తా' 'మా కొడుకును కాపాడండి' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. దీనిని బాబు మిత్రుడు జర్నలిస్ట్ అనిల్ ట్విట్టర్ ఎక్స్‌లో కేటీఆర్‌కు చేరవేయడంతో ఆయన స్పందించి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి 'కైండ్ టేక్ కేఆర్ ఆఫ్ ది చైల్డ్' అంటూ ట్విట్ చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి చిన్నారిని జాగ్రత్తగా చూసుకుంటామంటూ కేటీఆర్‌కు రీట్విట్ చేశారు. ప్రస్తుతం ఆ బాబు బోడుప్పల్ అంకురా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.




WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# అదరగొట్టిన మిల్కీ బ్యూటీ

**మన చౌరాస్తా, సినిమా :** టాలీవుడ్ హీరోయిన్ తమన్నా ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్టులతో చాలా బిజీగా ఉంటుంది. తెలుగుతోపాటు అటు హిందీలోనూ వరుస ఆఫర్స్ అందుకుంటుంది. వెండితెరపైనే కాకుండా ఓటీటీలోనూ సత్తా చాటుతుంది. ఓ వైపు కథానాయికగా.. మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోపాటు వెబ్ సిరీస్ అంటూ తెగ హడావిడి చేస్తున్న తమన్నా.. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్ అదరగొట్టేసింది. ఇన్నాళ్లు తెలుగులో పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా అలరించిన తమన్నా.. కేజీఎఫ్, జైలర్ వంటి హిట్ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ అదరగొట్టింది. ఇప్పుడు బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మూవీ స్త్రీ 2లో మిల్కీబ్యూటీ గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చింది. తాజాగా స్త్రీ 2 నుంచి తమన్నా స్పెషల్ సాంగ్ రిలీజ్ చేయగా.. అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందులో తమన్నా డాన్స్ చూసి అడియన్స్ ఫిదా అవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్, రాజ్‌కుమార్ రావ్, అపరశక్తి ఖురానా, అభిషేక్ బెనర్జీ, పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానుంది. 2018లో వచ్చిన సూపర్ హిట్ స్త్రీ సినిమాకు సీక్వెల్ గా ఈ మూవీని రూపొందించారు. స్త్రీ సినిమాలో బీటౌన్ బ్యూటీ నోరా ఫతేహి స్పెషల్ సాంగ్ చేయగా.. ఇప్పుడు ఆ సీక్వెల్‌లో తమన్నా భాటియాకు అవకాశం వచ్చింది. అమర్ కౌశిక్ 'స్త్రీ 2' చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి దినేష్ విజన్ నిర్మాతగా వ్యవహరించగా.. కొన్ని రోజులుగా ప్రమోషన్స్ భారీగా జరుగుతున్నాయి. ఆరేళ్ల క్రితం స్త్రీ సినిమా సూపర్ హిట్ కావడంతో స్త్రీ 2పై మరింత హైప్ పెరిగింది. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్ మూవీపై మరిన్ని అంచనాలు పెంచగా.. ఇప్పుడు విడుదలైన స్పెషల్ సాంగ్ ఆకట్టుకుంటుంది. యూట్యూబ్ లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ రాబట్టింది. గతంలో జైలర్ సినిమాలోని తమన్నా చేసిన కావాలయ్యా పాట కూడా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే.

vishwatejam.com

# విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

vishwatejam.com

విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

vishwatejam.com

విశ్వతేజం

సమస్త సమాచారం మీ గుప్పిట్లో..

మన చౌరాస్తా

The Complete

News way

## ఆగస్టు 31లోగా

# సీఎంఆర్‌ను పూర్తి చేయాలి